APGVB
We are with you !

# ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్

హెడ్ ఆఫీస్ : వరంగల్

ప్రభుత్వరంగ సంస్థ    వ్యవస్థాపకులు : ఎస్.బి.ఐ.

## సాంకేతిక భద్రత పై ఖాతాదారులకు అవగాహన పత్రం

### ఎటిఎం వాడకంలో జాగ్రత్తలు :



- మా బ్యాంకు వారు మీ కార్డు, పిన్ వివరములు అడుగరు. ఎవరైనా అడిగినచో ఎటువంటి సమాచారం ఇవ్వకండి.
- మీ ఎటిఎం కార్డుని భద్రంగా దాచుకోవలెను, ఎవ్వరికి ఇవ్వరాదు.
- ఎటిఎం పిన్ రహస్యంగా ఉంచవలెను. ఎవ్వరికి చెప్పరాదు. మీ స్నేహితులు, కుటుంబ సభ్యులకు కూడా.. !
- మీ ఎటిఎం పిన్ నంబర్‌ని గుర్తుపెట్టుకోండి. కార్డు పైన మరియు ఏ ఇతర ప్రదేశంలలో గాని వ్రాయరాదు.
- మీరు ప్రస్తుతం వాడుతున్న మొబైల్ నెంబర్‌ని మీ బ్రాంచ్‌లో నమోదు చెయ్యండి.
- మీ మొబైల్ ఫోన్‌కు బ్యాంకు ద్వారా వచ్చిన సంక్షిప్త సందేశం (SMS)లోని లావాదేవీని సరిచూసుకోండి.
- ఎటిఎం కార్డు వాడే సమయంలో తెలియని వ్యక్తుల సహాయం తీసుకోకండి.
- ఏదైనా ఎటిఎం సెంటర్‌లో అనుమానిత పరికరాలు (స్కిమ్మింగ్ డివైసెస్) గమనించినచో, మీ కార్డు వాడకుండా, వెంటనే ఎటిఎం సిబ్బందికి సమాచారం ఇవ్వండి.
- మీ ఎటిఎం కార్డు పోయినచో, లేదా దొంగలించబడినచో, వెంటనే కాల్ సెంటర్ ( టోల్ ఫ్రీ : 1800-3000-0620 / 8106573542 ) వారికి తెలియపరచి మీ కార్డుని నిరుపయోగపరచండి (బ్లాక్ చెయ్యండి)
- ఇంటర్‌నెట్‌లో ఏదైనా కొనుగోలుకు వాడునప్పుడు, కార్డు వివరములు Save చెయ్యకండి.

### మొబైల్ బ్యాంకింగ్ వాడకంలో జాగ్రత్తలు :

- మీ ఎం-పిన్, లావాదేవీ-పిన్ లను రహస్యంగా ఉంచుకోండి. మీ స్నేహితులకు, కుటుంబ సభ్యులకు మరియు ఇతరులెవ్వరికిని తెలియనివ్వకండి.
- మీ లావాదేవీ ఓటీపీ (OTP) ని ఎవ్వరికి తెలియనివ్వకండి.
- మీరు వాడని సమయంలో మీ మొబైల్ ఫోన్‌కి పాసువర్డ్‌తో కూడిన తాళం వెయ్యండి.
- మీ మొబైల్ ఫోన్‌ను ఎల్లప్పుడూ సురక్షితమైన ప్రదేశంలో ఉంచండి.
- మీ లావాదేవీ పూర్తి అయిన వెంటనే మొబైల్ బ్యాంకింగ్ అప్లికేషన్ నుండి బయటికి వచ్చి మూసివేయండి (Exit అవ్వండి)



### ఇంటర్నెట్ బ్యాంకింగ్ జాగ్రత్తలు :



- వెబ్-బ్రౌసర్ అడ్రస్ బార్‌లో సరైన URL నే (apgvbonline.com) ఇవ్వండి.
- ఇంటర్నెట్ బ్యాంకింగ్ వాడునప్పుడు "https://" మరియు తాళం గుర్తులను ( https:// ) తప్పనిసరిగా గమనించండి.
- ఇంటర్నెట్ బ్యాంకింగ్‌లోకి లాగిన్ అయ్యేటప్పుడు వర్చువల్ కీబోర్డ్‌ను వాడుట శ్రేయస్కరం.
- ఇంటర్నెట్ బ్యాంకింగ్ పాస్వర్డ్ / పిన్, ఓటీపీ లని బ్యాంకు వారు ఎప్పుడూ అడుగరు. దయచేసి ఇట్టి వివరములు ఎవ్వరికి చెప్పకండి.
- మీ లావాదేవీ ఓటీపీ ని ఎవ్వరికి తెలియనివ్వకండి.
- పబ్లిక్ నెట్వర్క్‌లలో, పిబ్లిక్ ఇంటర్నెట్ సెంటర్స్‌లలో, ఇంటర్నెట్ బ్యాంకింగ్‌ని వినియోగించకండి.

  మీ లావాదేవీ పూర్తి అయిన వెంటనే లాగౌట్ (Logout) అయ్యి, వెబ్-బ్రౌసర్‌ని మూసివేయండి (క్లోజ్ చెయ్యండి).

### సామాజిక తర్కంతో కూడిన ముప్పులను ఎదుర్కొనుట :



- తెలియని వ్యక్తుల నుంచి వచ్చిన ఈ-మెయిల్స్, ఫోన్ కాల్స్‌లకు ప్రతిస్పందించవద్దు. వారికి ఎటువంటి సమాచారం (పిన్, ఓటీపీ మొదలగునవి) ఇవ్వరాదు.
- ఏదైనా బహుమతి, లాటరి ఇవ్వజూపు ఈ-మెయిల్స్‌లను తెరవకండి. వాటితో పాటు వచ్చిన అటాచ్మెంట్‌లను తెరవకండి / చూడకండి.
- మీ వ్యక్తిగత సమాచారాన్ని (ఉదా :- పుట్టిన తేదీ) లేక వేరే ఇతర రహస్య సమాచారాన్ని ఎట్టి పరిస్థితులలో కూడా ఇతరులకు తెలియనివ్వకండి.